


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



ఆదివారం 1 జూన్ 2025 5 పేజీలు


### భూభారతి కార్యక్రమాన్ని

# పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్‌లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లుతో భూ భారతి చట్టం ప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే జూన్3 నుండి 20వ తేదీ వరకు అన్ని మండ లాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిం చాలని తెలిపారు. ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని, క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, నాయబ్ తహ సీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు

# ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తహసీల్దార్లకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం తహశీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి సరిపడా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇసుకను రవాణా చేసే వాహనాలకు ప్రత్యేకంగా జారీ చేసిన వే బిల్లులను అందించాలని, అనుమతుల విషయంలో అనవసర ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పేరిట ఇసుక పక్క దారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ఎంపీడీఓలు, ఎంపీఓలను సంప్రదించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులను నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. వర్షాలు ప్రారంభం అయితే వాగులు, నదులలో వరద జలాలు చేరుకొని ఇసుక లభించే పరిస్థితి ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని వానలు కురియకముందే సరిపడా ఇసుక నిల్వలను ఇందిరమ్మ లబ్ధిదారులు ముందస్తుగా సమకూర్చుకునేందుకు వారికి వెసులుబాటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

### రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

# కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

### - అభినందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరపున రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రారంభించగా, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 60 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తలసేమియా పేషెంట్ల కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అన్ని దానాలలోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ఉపకరిస్తుందని గుర్తు చేశారు. హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ నెలకొల్పి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ద్వారా ప్రతీ ఏటా ఈ తరహా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం ముదావహమని, ఇదే స్ఫూర్తితో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రక్తదానం చేసిన ఉద్యోగులకు రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసి యేషన్ తరపున ప్రశంసా పత్రాలు అందజేశారు. రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ప్రభు, అసోసియేషన్ ప్రతినిధులు మహేష్, శ్రీనివాస్, తహసీల్దార్ సత్తయ్య రెడ్డి, రెడ్ క్రాస్ బాధ్యులు బుస్స ఆంజనేయులు, తోట రాజశేఖర్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పశువులను అక్రమంగా

# రవాణా చేస్తే చర్యలు తప్పవు

### - సిపి సాయి చైతన్య

**సూర్య రెంజల్**



బక్రీద్ పండుగను సందర్భంగా సంత నుండి ఆవులను, దూడలను, పశువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని సిపి సాయి చైతన్య హెచ్చరించారు. శనివారం రెంజల్ మండలంలోని సాటపూర్ సంతలో నుండి పశువులను తరలిస్తున్న వాహనాలను సిపి ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ నేపథ్యంలో ఆవులను, దూడలను, విక్రయాలుగాని, కొనుగోలు గానీ చేయరాదని స్పష్టం చేశారు. సంతలో కొనుగోలు చేసిన, విక్రయించిన వారు పశు వైద్యాధికారుల ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సంబంధిత సంత యొక్క పంచాయతీ రసీదు ను కూడా తీసుకోవాలని, వాహనదారులు కూడా పరిమితికి మించి పశువులను రవాణా చేసినట్లయితే వారిపై కూడా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్సై చంద్రమోహన్, పశు వైద్యాధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# అక్రమ భూ కబ్జాలు అడ్డొస్తే అట్రాసిటీ కేసులు

**-భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి-మీడియా సమావేశంలో బాధితుల ఆవేదన**

సూర్య ఇందూర్




తమ భూముల్ని అక్రమంగా భూకబ్జాకు పాల్పడుతూ అడ్డుకుంటున్న తమపై అట్రాసిటీ కేసులు బనాయిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటూ బాధితులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమి యాజమాని సింహాద్రి వెంకటేశ్వర్ రావు, మాట్లాడుతూ తమకు నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండలం మద్దేపల్లి గ్రామ శివారులో 7 ఎకరాల 35 గుంటల భూమి మాకు ఉండేదని, మా భూమిని కాట్రోత్ రవికుమార్ అనే వ్యక్తి కబ్జాకు పాల్పడుతున్నారని బాధితుడు ఆరోపించాడు. మాభూమిలోకి వెళ్లి మేము పొలం వేసుకున్న మాకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వేసిన పొలాన్ని కోసుకొని మరీ అమ్ముకున్నారని, ఎవరైనా ఆయనను ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెడుతున్నారని, బాధితుడు ఆరోపించారు. మా భూమి సర్వే నెంబర్ 193,194,195,189,199 లో 5 ఎకరాల 17 గుంటలు భూమిని కట్రోత్ రవి, వాళ్ళ తండ్రి ని మేము 2005 వ సంవత్సరంలో అమ్మినాము అన్నారు. మిగిలిన 2 ఎకరాల 8 గంటల భూమిని ఆయన కబ్జా చేసుకున్నారని బాధితులు తెలిపారు. ధరణిలో ఎమ్మార్వోలు చేసిన తప్పుల వలన, మాకు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. మాపై అన్ని మీడియాలలో తప్పుడు కథనాలు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి వార్తలను నమ్మద్దని అన్నారు. మాకు జీవనాధారం ఈ భూమి తప్ప, వేరే ఏమీ లేదని. అడ్డొస్తే మా పైన అట్రాసిటీ కేసులు పెట్టి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు., అలాగే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మా పరిస్థితులను చూసి మాకు న్యాయం చేసేలా చూడాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు యూజీసీ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి హెూదా


సూర్య ఇందూర్



తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ప్రముఖ విద్యా సంస్థ ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలకు 2025-26 విద్యా సంవత్సరం నుండి నూతన ఒగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ),న్యూ ఢిల్లీ వారు స్వయం ప్రతిపత్తి హెూదాను కల్పించారు. ఈ గుర్తింపు ద్వారా కళాశాల విద్యా ప్రాముఖ్యత, సృజనాత్మ కత,సమగ్ర విద్యా అభివృద్ధి దిశగా సాగుతున్న ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచింది. స్వయం ప్రతిపత్తిలో,కళాశాలకు స్వంత పాఠ్య ప్రణాళిక రూపొందించుకోవడం,కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం, అధునిక విద్యా అవసరాలు,పరిశ్రమ అవసరాలను ప్రతిబింబించే విధంగా విద్యా ర్థులను తీర్చిదిద్దడం స్వయంగా కళాశాల పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విదానాలను స్వేచ్ఛగా అమలు చేసే అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.ఎం.మరయ్య గౌడ్ మాట్లాడుతూ, "స్వయం ప్రతిపత్తి హెూదా మా గత 33 సంఎల నిరంతర కృషికి గౌరవ సూచకమే కాక, భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతను సూచిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులలో మెరుగైన నైపుణ్యా కల్పిచడం,జ్ఞానం కల్పించే దిశగా వినియోగించుకుంటాం" అని గర్వంగా పేర్కొన్నారు. ఈ హెూదా కళాశాల స్థిరమైన విద్యా ప్రదర్శన,అధిక నాక్ రేటింగ్ (స్కోరు), పరిపాలన,అధ్యాపక అభివృద్ధి లో నిరూపితమైన ట్రాక్ రికార్డు ఆధారంగా లభించింది. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు యూజీసీ,తెలంగాణ విశ్వ విద్యాలయం,ఈ ప్రయాణంలో మద్దతు ఇచ్చిన అందరు భాగస్వాములకు ఎస్ ఎస్ ఆర్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## కార్యకర్తలకు సముఖత స్థానం కల్పించడమే లక్ష్యం

సూర్య రెంజల్



కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి సముఖత స్థానం కల్పించడమే లక్ష్యమని మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. శనివారం మండలంలోని తాడిబిలోలీ, రెంజల్ మండల కేంద్రంలో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు గ్రామస్థాయిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను, కార్యకర్తల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి, గ్రామ కమిటీ అధ్యక్ష, వివిధ పదవులకు సంబంధించిన వారి యొక్క నివేదికను తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో వేసిన కమిటీ యొక్క నివేదికను అధిష్టానానికి పంపించడం జరుగుతుందని, అధిష్టాన ఆదేశాల మేరకు పదవులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిబాబా గౌడ్, సిహెచ్ రాములు, డైరెక్టర్ శీను, కాంగ్రెస్ నాయకులు నరసయ్య, గంగాధర్, శంకర్, వెంకట్, అనిల్, సాయగౌడ్,సాయిలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సఫలం

సూర్య రాజంపేట



రాజంపేట మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు పేదలకు అందిస్తుందని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి శనివారం అన్నారు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు గాని సబ్సిడీ గ్యాస్ గాని ఉచిత విద్యుత్ గాని ఆరు గ్యారెంటీ ల పథకాన్ని తీరును అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బీద ప్రజలు లబ్ధి పొందుతున్నారు కనుక ప్రజల్లోకి లోతుగా తీసుకువెళ్లాలని కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మమ్మదల్లి షబ్బీర్ అలీ సూచించడం జరిగింది క్రమశిక్షణ తోని పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా క్రమశిక్షణ కార్యకర్త గా పార్టీ కి పని చేయాలని సూచించినారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి గడపగడపకు పోయి వారికి వివరించి మన పథకాల గురించి అవగాహన విధంగా సూచించాలని ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని పనిచేయాలని కార్యకర్తలకు అందరికీ సూచించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

సూర్య నిజాంసాగర్



మహమ్మద్ నగర్ మండలంలోని గిర్ని తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సవా యి సింగ్ అందజేశారు. శనివా రం గిర్ని తాండాలో లబ్ధిదారుల కు మంజూరు పత్రాలను అందజేసిన అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిం చారు. ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలన్నారు పేదల సొంతి ంటి కల నేరవెర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాములు,గంగారాం,దాన్సిన్, రాములు,సురేష్ కళ్యాణ్, శ్రీకాంత్,పార్శ్య, సిన,సక్రం, రవీందర్,రాజు గణ,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసిన ఎసిపి

**- కల్తీ విత్తనాలు, కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు**

ఆర్మూర్ ప్రతినిధి సూర్య.



నకిలీ విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలు, నకిలీ పురుగుల మందు, కల్తీ విత్తనాలను నివారించ డంలో భాగంగా పోలీస్ అధికారులు వ్యవసాయ అధికారులతో సమిష్టి తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఆర్మూర్ లో సీడ్స్లు, ఫర్టిలైజర్స్ షాపులను ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, టౌన్ సిఐ సత్యనారాయణ గౌడ్ వ్యవసాయ అధికారి లు కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలో గల శ్రీ నారాయణ అండ్ బ్రదర్స్, ఆదిత్య సీడ్స్, బాలాజీ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్, శ్రీనిధి ఏజెన్సీస్, శ్రీ వెంకటేశ్వర సీడ్స్, భాస్కర ఏజెన్సీ, సుధా అగ్రో షాపులలోని స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ నకిలీ పురుగుల మందు కాలం చెల్లిన నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను మోసం చేసే విధంగా ఎలాంటి ప్రయత్నాలు చేసినా వారిని ఉపేక్షించేది లేదని వారు పేర్కొన్నారు. నిత్యం తనిఖీలు చేస్తూ కల్తీ నివారణ చర్యలు తీసుకుంటామని అన్నారు. నకిలీ విత్తనాలే కాని నకిలీ పురుగుల మందు విక్రయించే వారి పట్ల సమాచారం ఇచ్చినప్పటికీ తనిఖీలు నిర్వహించి అవి నిజమని తేలితే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులు సైతం అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడుగా చాకలి కుమార్

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడుగా చాకలి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లింగంపేట్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్ తెలిపారు. శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ యూత్ సెక్రటరీ రాందాస్,రాజేశ్వర్ గౌడ్,మండల యూత్ నాయకుడు బెస్త నవీన్ గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన యూవజన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు తలారి అభిషేక్, కార్యదర్శిగా నీల నవీన్,సంయుక్త కార్యదర్శిగా దుర్గపతి,ప్రత్యేక సలహాదారుడిగా సంగెపు వంశీ,యూత్ సోషల్ మీడియా సభ్యుడిగా గూని ఎల్లమయ్య,కమిటీ సభ్యులుగా ప్రవీణ్, సృజన్,అజయ్,మల్లేష్,తిరుపతి,ప్రశాంత్,పరశురాం,అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు మణిగిరి నాగరాజు, పోల్కంపేట్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజయ్ గౌడ్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,కార్యదర్శి సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సాజిత్, కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, శివ్వయ,నవీద్,రమేష్, శ్రీనివాస్,సాయిబాబా,అనిల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

సూర్య రెంజల్



నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకై ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ తెలిపారు. రెంజల్ మండలంలోని రెంజల్, తాడి బిలోలి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఇటీవల అనారోగ్యానికి గురై, చికిత్సకు అయినటువంటి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి,మంజూరైనటువంటి ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. నిరుపేదలను ఆదుకునేం దుకే ముఖ్యమంత్రి సహాయ నుండి నిధులను మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ అధ్యక్షులు గుజ్జుల సాయ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, డైరెక్టర్ శీను, నాయకులు బాబు నాయక్, నరసయ్య, గంగాధర్, శంకర్, వెంకట్, అనిల్, సాయగౌడ్,సాయిలు, అంజాగౌడ్, రమేష్, పోశెట్టి, సద్దాం,కుదుస్, నాయకులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి గ్రామ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**- తహసీల్దార్ ఎం డి ముజీబ్**

**సూర్య- బాన్సువాడ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చినటువంటి భూభారతి చట్టం ను జూన్ 3వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సందర్భంగా మద్నూర్ మండల ంలోని 23 గ్రామాలలో భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఎండి ముజీబ్ తెలిపారు. జూన్ మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకుగ్రామాల వారిగా సదస్సులు నిర్వహిస్తున్నమన్నారు. భూమి హక్కులలో (పాసు పుస్తకం లో పేర్లు తప్పుగా నమోదు అయిన, భూ విస్తీర్ణం తప్పుగా నమోదు అయిన, భూమి ఇతర వారి ఖాతా లో తప్పుగా నమోదు అయిన , పైన తెలిపిన వాటిలో తప్పులు ఉన్నట్లు అయితే రికార్డులు పరిశీలించి వాటినిసరిచేయడానికి ధరఖాస్తు స్వీకరించి సమస్య పరిష్కారానికి చర్యలుతీసుకుంటామన్నారు. భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు రికార్డులలో నమోదుచేసుకోవడానికి, చట్టం వచ్చిన నాటి నుండి సం " లోపు ధరఖాస్తూ చేసుకోవాలన్నారు. పెండింగ్ సాదాబైనామాధరఖాస్తుల పరి ష్కారము, వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే వాటిపై విచారించి పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత జాబితా భూమిలో (POT Act.) అసైన్డ్ భూములలో ఇప్పటికే భూమి హక్కులు పొంది, ఏమైనా తప్పుగా నమోదు అయిన, రికార్డులలో నమోదు కానీ, సమస్యలు ఉంటే వాటిపై కూడా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. సివిల్ లేదా రెవెన్యూ కోర్టు తీర్పు, లోక్ అదాలత్ అవార్డ్, అసైన్డ్ మెంట్ పట్టా, 38ఈ సర్టిఫికెట్, 13బి సర్టిఫికెట్, ఓ. ఆర్. సి, సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే వాటిని పరిశీలించి రికార్డుల ప్రకారం ఉన్నట్లు అయితే పరిష్కరి స్తామన్నారు. భూమి పట్టా దారుకు రికార్డు లలో ఉన్న దానికంటే తక్కువగా నమోదు అయినట్లు (Extent) అయితే దాన్ని సరి చేయుటకు దరఖాస్తు తీసుకుంటా మన్నారు. అంశాల వారిగాగ్రామా లలోజరిగేభూభారతి రైతు సదస్సుల లో దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిం చడంజరుగు తుం దన్నారు. సదస్సుల నుమండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు మండలంలోని 23 గ్రామాలలో భూభారతి రైతు సదస్సులు రెండుబృందాలుగా నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు.

# మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కాలు ప్రదానం

**సూర్య -బాన్సువాడ రూరల్**




బాన్సువాడ డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు విద్యార్థులు 2024 - 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో కాసుల రోహిత్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం తనవంతు కృషి చేస్తానని, ఫీజు రియంబర్స్మెంట్ కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఆంజనేయులు, బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, డాక్టర్ తోట కిరణ్, ప్రదీప్ పటేల్, గంగాధర్, బిట్ల సురేందర్, గుడాల నగేష్, మంద ప్రవీణ్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకే సంక్షేమ ఫలాలు

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

**సూర్య బీబీపేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు వాటి ద్వారా పేదలు పొందుతున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కామారెడ్డిలో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారని తెలిపారు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు పక్కగా ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని పేదలకు అందేలా చూడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారన్నారు సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అపోహ వద్దని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్దే లక్ష్యంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగుతుందన్నారు గత ప్రభుత్వం పదేళ్ళుగా రేషన్ కార్డులు, ఇళ్లు జారీ చేయక సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే రాష్ట ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో గ్రామాల్లో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాలో అర్హత కలిగి పేర్లు లేని నిరుపేదలు ఆందోళనకు గురికావద్దని తన దృష్టికి తీసుకురావాలని తెలిపారన్నారు రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగనుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారని ఆయన అన్నారు రాష్ట ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తోం దన్నారు. ఈ పథకం యువతను ఆర్థికంగా బలోపేతం చేసి నిరుద్యో గాన్ని తగ్గిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తు తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# పండుగలు ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలి

**- డి.ఎస్.పి విటల్ రెడ్డి**

**సూర్య- బాన్సువాడ**



పండుగలుప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని డి.ఎస్.పి విటల్ రెడ్డి సూచించారు. బక్రీద్ పండగ సందర్భంగా శనివారం రాజకీయ పార్టీ నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. హిందూ ముస్లింలు సామరస్యంతో, కుటుంబ సభ్యులలా పండగలు జరుపుకోవాలన్నారు. పండగ ఏ మతానికి సంబంధించిన, హిందూ ముస్లిం లు అన్నదమ్ములలా పండగ చేసుకోవాలన్నారు. బాన్సువాడ డిఎస్పీగా విటల్ రెడ్డి ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో నాయకులు ఆయనను పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఐ అశోక్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాలేక్, వాహబ్, ఎజాజ్, అలీ బిన్ అబ్దుల్లా, కృష్ణారెడ్డి, నార్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ లో బడిబాట

**సూర్య -బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమం చేపట్టారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచా యతీలో ప్రజల తోసమావేశం ఏర్పాటుచేశారు. విద్యార్ని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోప్రభుత్వంఅన్నివసతులనుకల్పించిందన్నారు. నాణ్యమైనవిద్యనుఅందిస్తున్నారనివివరించారు. ప్రభుత్వపాఠశాలలోచదువుకున్నవిద్యార్థులకుఉజ్వలభవిష్యత్తుఉంటుందనితెలిపారు. కార్యక్రమంలో గ్రామమాజీసర్పంచ్ వెంకట రమణ రావు దేశ్ ముఖ్, కార్యదర్శి భరత్, ఉపాధ్యాయులు నబి, పాఠశాల చైర్మన్ విఠవ్వ, శ్రీను, కటికే మోతిరామ్. డాకయ్య పాపయ్య. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# యోగా వల్ల కలిగే లాభాలపై అవగాహన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలోని ZPHS పాఠశాల వేదికగా శనివారం యోగా కార్యక్రమం జరిగింది. యోగా మాస్టర్ తమ్మన్నగారి స్రవంతి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగ ద్వారా కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. యోగ వలన మనశ్శాంతి, ఏకాగ్రత పెరుగుతాయని, నిద్రలేమి, అలసట వంటి సమస్యలు తొలగిపోతాయని, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య. యోగ ఇన్స్టిట్యూట్ అజయ్. బల్ల శ్రీనివాస్, ఆశ వర్కర్ సౌందర్య పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘ జిల్లా అధ్యక్షుడు కొత్తోల్ల గంగారం సూచించారు. శనివారం బిక్కనూర్ పట్టణ అంబేద్కర్ యువజన సంఘ నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు దుబాసి భాను ప్రకాష్, కార్యవర్గ సభ్యులు గోసు రమేష్, భూపాల్, మహేష్, ఉపాధ్యక్షులు ఆకుల బాబు బామ్ సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాసి నరేందర్, భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్, అంబేద్కర్ యువజన సంఘ మండల అధ్యక్షులు దుబాసి స్వామి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

**సూర్య- బాన్సువాడ రూరల్**

విద్యార్థులకు చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు గుర్తించి వైద్యం అందిస్తే పెద్దవాళ్లయ్యాక దుష్ప్రభావాలు కనిపించవని డిప్యూటీ డిఎంహెచ్ ఓ, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారిని విద్య సూచించారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమం(ఆర్



బి ఎస్ కే) మొబైల్ హెల్త్ టీం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో మొబైల్ టీం సభ్యులు విద్యార్థులకు ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. చిన్నారుల్లో లోపాలను గుర్తించి అవసరమైన వారికి చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విక్రమ్, అర్జున్, సిహెచ్ఓ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**సూర్య రాజంపేట**




రాజంపేట్ మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అవసరాల కోసం సరఫరా చేసిన ఈ పుస్తకాలను మండల విద్యాధికారి పూర్ణచందర్ రావు చేతుల మీదుగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులుఅనిల్, లింగం, సూర్యపాల్, రమేష్, సాయిరెడ్డి, భోగ్యత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**- పదవీ విరమణ సన్మాన మహోత్సవం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేసిన ప్రతి ఒక్కరికి విరమణ అనేది ఎక్కడో ఒక జాగాలో విరమణ తీసుకోవాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్వన్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో పని చేస్తున్న నలుగురు అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సన్మాన సభ జరిగింది... జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్.భీమ్ కుమార్ ,ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ప్రభాకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జయంత్ రెడ్డి ,దోమకొండ మండల తహసీల్దార్ సంజయ్ రావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ – రెవెన్యూ విక్టర్ బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి ,కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ




జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ కింద స్థాయి నుండి ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు జిల్లా అధికారులు గా పదోన్నతి పొంది 30 సం. లకు పైగా సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు..అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షించారు... సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ విరమణ పొందిన ఉద్యోగులు సమయం వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు... తర్వాత జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు రెవెన్యూ కలెక్టర్ వి విక్టర్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ వీణ కామారెడ్డి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ తో పాటు రిటైర్మెంట్ అయ్యే అధికారుల కుటుంబాలు కూడా పాల్గొన్నాయి వారితోపాటు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ లో ఉరడమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య- బిక్కనూర్ 02**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఊరాడమ్మ ఆలయ నిర్మాణ పనులకు శనివారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొండా సిద్ధిరాములు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలైన ఊరాడమ్మ ఆలయాన్ని నిర్మించడం జరుగుతుందని, ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ సిద్ధి రాములు, సొసైటీ మాజీ చైర్మన్ వంగేటి నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ కోక స్వామి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ధూమపాన రహిత మండలంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



మండలాన్ని ధూమ పాన రహిత మండ లంగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని, మండల వైద్యురాలు హెమిమా చెప్పారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధూమపానం చేయడం వల్ల కలిగే అనర్ధాలను, వచ్చే క్యాన్సర్ వ్యాధులను వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలచే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ధూమపానాన్ని నిర్మూలించేం దుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, వైద్య సిబ్బంది సతీష్, ప్రశాంత్, పూజ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం.. పట్టించుకోని సిబ్బంది

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని కుమార్ గల్లి, జెండా గల్లి రోడ్, శ్రీరామ్ నగర్ కాలనీ తదితర ప్రాం తాల లో నెలల తరబడి గ్రామపంచాయ తీ సిబ్బంది చెత్తను తొలగించకపో వడంతో ఆయా కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. చెత్తాచెదా రం పేరుకుపోవడంతో దుర్గంధం వేద జల్లి దోమలు వృద్ధి చెందుతున్నా యని, తద్వారా కాలనీవాసులు అనారోగ్య పాలవుతు న్నారని, వర్షాలు కురుస్తున్నందున విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందు న ఇప్పటికైనా సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరుతున్నారు.

## గోవులను అక్రమంగా తరలించకుండా చూడాలి

**- డి.ఎస్.పి కి వినతి పత్రం అందించిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్**

**సూర్య ఎల్లారెడ్డి**



బక్రీద్ సందర్భంగా హిందువుల దేవత , ఐన గోమాతలను అనుమ తి లేకుండా అక్రమంగా కసాయి వాళ్లు వాహనాలలో కభేలాలకు తరలించకుండా చూడాలని శని వారం డిఎస్పి శ్రీనివాసరావుకు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ , సబ్ ఇన్స్పెక్టర్ లకు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ హిందూ వుల మనోభావాలు దెబ్బ తీయడం వంటి కార్యకలాపాలకు కొందరు కసాయి వాళ్లు పాలుపడుతున్నారు ఇటువంటి క్రూరమైన చర్యలు చేసే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందూ సంఘాలు కోరారు

## గ్రామల్లో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

**-ఎంపీఓ మలహరి**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుద్య పనులపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఎంపీఓ మలహరి కార్యదర్శులకు ఆదేశించారు. శనివారం లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి, శెట్పల్లి,అయ్యపల్లి తాండలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి గ్రామ పంచాయతీలో రానున్న వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకొని సోమవారం నుండి మండలం లోని ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోర్లను శుభ్రం చేస్తూ ఆయిల్ బయిల్స్,బ్లీచింగ్ పౌడర్, వేయలన్నారు. నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు,నరేష్,భాగ్యలక్ష్మి,రవి,పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

## ఎల్లారెడ్డి ఇంచార్జీ అర్ డి ఓ గా బాధ్యతలు చేపట్టిన కిరణ్మయి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి అర్ డి ఓ గా పదవి విరమణ చేసిన మన్నె ప్రభాకర్ స్థానం లో కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కిరణ్మయి ఎల్లారెడ్డి ఇంచార్జ్ ఆర్డీవో గా శనివారం బాధ్యతలు చేపట్టినట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఆమె మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేయడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## గల్ఫ్ కార్మికుని మృత దేహం ఇంటికి పంపిన GWAC రామారెడ్డి మండల ప్రెసిడెంట్ బండ సురేందర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోకుల్ తండ గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ వయస్సు 19స గత 9 నెలల క్రితం దుబాయ్ లోని బర్కిలీ కంపెనీలో పని నిమిత్తం వెళ్లడం జరిగింది. నిత్యా డ్యూటీ రీత్యా చేస్తుండగా అనకోకుండా కడుపు నొప్పి ,బాడీ పెయిన్ రావడంతో కంపెనీలోని హాస్పిటల్ కి వెళ్లడం జరిగింది . ఒక రోజు తర్వత చికిత్స పొందుతూ 25/05/2025 అనుకోకుండా చనిపోయాడు.. ఇంత చిన్నవయసులో కుటుంబ పరిస్థితుల్ని బట్టి ఏదో సాధించాలని దుబాయ్ వచ్చిన తర్వాత ఇలా జరగడం చాలా బాధాకరం అని తోట తోటి ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి కి లో న అయ్యారు. మృతుడు చేస్తున్న కంపెనీ సిబ్బంది కూడా ఒక్కసారిగా శాఖయ్యారు. ఈ విషయం GWAC యూఏఈ అధ్యక్షులు గద్చంద నరేందర్ కి కుటుంబ సభ్యులు రాంచందర్ నాయక్ & దశరథ్ నాయక్ GWAC సభ్యులు,దుబాయ్ సిటీ ఉపాధ్యక్షులు & KYCS – వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది రవి కుమార్ కురుమ , రాము, GWAC దుబాయ్ సిటీ ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ అజాద్ , నరేష్ . పవన్ సాయి.లు తెలిపారు. కంపెనీ పూర్తి సహకారంతో మృతదేహాన్ని శనివారం రోజున ఇండియాకు పంపించడం జరిగింది. అలాగే హైదరాబాద్ ఎయిర్పోర్ట్ NRI ఆఫీసర్ చిట్టీ బాబు సహకారంతో హైదరాబాద్ నుండి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కంపెనీ యాజమాన్యం దినేజ్ సర్ తో అన్ని విషయాలూ మాట్లాడడం జరిగింది. దుబాయ్ లో ఇన్సూరెన్స్ కూడా క్లెయిమ్స్ చేయించాలి అనీ కోరడం జరిగింది. వాళ్ళు అన్నింటికి ఒప్పుకున్నారు.. కంపెనీ నుండి మంచి రెస్పాన్స్ ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి 500 కోట్లతో NRI ప్రత్యేక బడ్జెట్ పెట్టి కుటుంబానికి కూడా 5 లక్షల రూ,, ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని మా GWAC రామారెడ్డి మండల ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి కోరారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో బీబీపేట విజయం

**బీబీపేట్ (సూర్య )**




మండల కేంద్రంలో గత 15 రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించరు. ఇందులో 36 టీములు హాజరయ్యాయి. ఈరోజు చివరి మ్యాచ్ గాను బస్వాపూర్ వర్సెస్ బీబీపేట్ టీం లు పోటీ పడడం జరిగింది. మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న బీబీపేట 12 ఓవర్లకు 90 చేయడం జరిగింది. అనంతరం బస్వాపూర్ 12వ రోజులకి 82 చేసి 8 వికెట్లు నష్టపోవడం జరిగింది. బీబీపేట జట్టు విజయం సాధించింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బట్టుపల్లి రంజిత్ గౌడ్ మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ఎంపిక అవ్వడం జరిగింది,మొత్తం టోర్నమెంట్ సిరీస్ గా స్వామి నిలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సై ప్రభాకర్ విచ్చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా,ఖాజా, రవీందర్ శంకర్,హరీష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న లేగ దూడల పట్టివేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా బొలెరో వాహనంలో తరలిస్తున్న 12 లేగ దూడలను అదుపులోకి తీసుకున్న ట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. నిజామాబాద్ నుండి హైదరాబాదు వైపు వెళుతుండగా పోలీసులు తనిఖీలు నిర్వహించగా, ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో దూడలను గోశాలకు తరలించినట్లు ఎస్సై చెప్పారు. అలాగే స్థానిక టోల్ ప్లాజా వద్ద డీసీఎం వ్యానులు అక్రమంగా తరలిస్తున్న 26 ఎడ్లను స్వాధీనం చేసుకున్నట్లు, హెడ్లను నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని సత్తాపూర్ గ్రామం నుండి మెదక్ జిల్లా నార్సింగ్ గ్రామంలో మార్కెట్లో అమ్మడానికి తరలిస్తుండగా, టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నట్లు, ఈ మేరకు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు, ఎవరైనా అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు

# కామారెడ్డి బస్టాండ్ లో డిఎం కరుణశ్రీ తనిఖీలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రమైన కామారెడ్డి ఆర్టీసీ బస్టాండులో ఆర్టీసీ డిపో మేనేజర్ కరణశ్రీ తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ పరిసరాలను క్యాంటీన్ ను మూత్రశాలలను నీటి సమస్యను ప్రయాణికుల సౌకర్యాలను బస్టాండ్ లో కనీస సౌకర్యాలను కామారెడ్డి ఆర్టీసీ డిఎం తనిఖీ చేశారు. శనివారం సోమవారం ఉద్యోగస్తులకు నిజామాబాద్ హైదరాబాద్ రూట్ల లో ప్రత్యేక బస్సులు కేటాయించాలని పలువురు ఉద్యోగులు కామారెడ్డి డిఎం కరుణశ్రీకి విన్నవించారు. నీటి సమస్య ఉందని పలువురు ప్రయాణికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆర్టీసీ ఉచిత మూత్రశాలలు పనిచేయడం లేదని ప్రయాణికులు అధికారుల దృష్టికి తెచ్చారు. తాగునీటి సమస్య తీర్చాలని కొందరు ఆర్టీసీ మేనేజర్ ను కోరారు.



దుకాణాలను క్యాంటీన్ ను పరిశుభ్రంగా ఉంచాలని వ్యాపారస్తులను ఆర్టీసీ డిఎం కోరారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. దోమకొండ పెద్ద మల్లారెడ్డి నిజాంసాగర్ గుండారం రూట్లలో మరిన్ని బస్సులు ప్రారంభించాలని ప్రయాణికులు ఆర్టీసీ డిఎం ను కోరారు. అధిక రెడ్డి దోమకొండ రూట్ లో ప్రతిరోజు 8 ట్రిప్పులతో స్పెషల్ షటిల్ సర్వీస్ నడిపించాలని దోమకొండ, బీబీపేట్ పెద్దమలారెడ్డి రూట్లలోని ప్రయాణికులు డిఎం దృష్టికి తీసుకొచ్చారు. అధిక రద్దీ ఉండే బాన్సువాడ నిజాంసాగర్ దోమకొండ పెద్దమ్మ గారిని గుండారం రామారెడ్డి రోడ్లలో మరిన్ని బస్సులు నడిపిం చాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రతి శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేస్తానని ఆర్టీసీ డిఎం కరణశ్రీ విలేకరులతో తెలిపారు. మరిన్ని బస్ సర్వీస్ లు ఏర్పాటుకు, నీటి సమస్య పరిష్కారానికి ప్రయాణీకుల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని కామారెడ్డి ఆర్టీసీ డిఎం కరుణ శ్రీ తెలిపారు. ఆమె వెంట సీఐ లింగమూర్తి బస్ డిపో కంట్రోలర్ ఇతర ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లెక్కల పై ప్రశ్నిస్తే... పదవి నుంచి తొలగిస్తారా

### -మాజీ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఆగ్రహం

**సూర్య రెంజల్**



మహిళా సమైక్య లోని సంబంధించిన లెక్కల పై ప్రశ్నిస్తే పదవి నుంచి తొలగిస్తారని తాజా మాజీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లసింగారి లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం చిన్నయ్య తో మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు లసింగారి లక్ష్మి వాగ్వివాదానికి దిగిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల సమైక్య సంఘంలో హార్వెస్టర్ మరియు వడ్ల కొనుగోళ్లకు సంబంధించిన లావాదేవీల విషయంపై ప్రశ్నిస్తే సమాచారం ఇవ్వకుండానే పదవి నుండి తొలగించి, నూతన కమిటీని ఏపీఎం ఏకపక్షకంగా ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ మహిళా సమైక్య అధ్యక్షురాలు తెలిపారు. మహిళా సమైక్య మండల కమిటీకి సభ్యులైన కోశాధికారి, కార్యదర్శిలు లేకుండా గానే, మరొక నూతన మండల సమైక్య కమిటీని ఏర్పాటు చేశారని, ఏపీఎం ను ప్రశ్నిస్తే తమకు తెలవదంటూ తెలిపారని ఆమె అన్నారు. మహిళల పట్ల చిన్నచూపు చూస్తూ, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మండల కమిటీని ఏర్పాటు చేయటం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఇట్టి విషయంపై ఉన్నత అధికారులకు కూడా సమాచారాన్ని అందించిన వారు కూడా అక్కడనే సమస్య పరిష్కారం చేసుకోవాలని తెలిపారని ఆమె వాపోయారు. ఏపీఎం పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## మహిళను రక్షించిన పోలీస్ అధికారులు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల్ ఆరేపల్లి గ్రామంలో ఇటీవల ఓ సంఘటన చోటుచేసుకుంది. నామ పారిజాతం అనే మహిళ, కుటుంబ సమస్యల కారణంగా మానసిక స్థిరత్వం కోల్పోయి, ఆర్టీసీ బస్సుల్లో చిట్యాల నల్గొండ యాదృచ్ఛికంగా ప్రయాణిస్తూ ఆరేపల్లికి చేరుకుంది. ఆమె అనుమానాస్పదంగా తిరుగుతున్నట్టు గమనించిన స్థానికులు పోలీసులను సమాచారం అందించారు. రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి 100 నెంబర్‌కు కాల్ చేయగా, పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి ఆమె వద్దకు చేరుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ బాలరాజు, కానిస్టేబుల్స్ చిరంజీవి, చరణ్, ప్రేమ్ సింగ్ మహిళతో మాట్లాడి ఆమె వ్యక్తిగత వివరాలు తెలుసుకున్నారు. ఆమె వద్ద ఉన్న ఆధార్ కార్డు ద్వారా కుటుంబ సభ్యులను గుర్తించి, వారికి సమాచారం ఇచ్చారు వారు విన్న స్పందించి చిట్యాల నలగొండ నుంచి బయలుదేరి వచ్చినారు.తర్వాత ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటనలో పోలీస్ అధికారుల వేగమైన స్పందన, మానవతా దృక్పథం ప్రశంసనీయం. రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్ పోలీసుల కృషిని అభినందించారు..

## బక్రీద్ పండగను పురస్కరించుకొని పిస్ కమిటీ సమావేశం

### - సోషల్ మీడియా అసత్య ప్రచారాలు నమ్మకూడదు..!

### - డి.ఎస్.పి సుంకరి శ్రీనివాసరావు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రం లోనీ ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో శనివారం డీఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగిన "పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఎల్లారెడ్డి లోని హిందూ,ముస్లిం మతాలకు చెందిన మత పెద్దలు , ఆయా పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ సుంకరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని మతాల పెద్దలు పోలీసువారికి సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో మత కలహాలను సృష్టించే విధంగా, విషపూరిత పుకార్లను నమ్మవద్దని కోరారు. నిజాలు తెలియకుండా మీకు వచ్చిన అసత్యపు ప్రచారాలను ,సోషల్ మీడియా సందేశాలను దాని గురించి నిజామా అబద్ధమా అని ఆలోచించకుండా ఇతరులకు షేర్ చేయకుడదన్నారు.దాని వలన ఎలాంటి ప్రమాదమైన జరగవచ్చు అని అన్నారు ప్రశాంత మైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని మతాల వారు అన్ని వర్గాల వారు పోలీసులకి సహకరించాలని కోరారు ప్రజా భద్రత, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేలా చూడడం పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ప్రజా శాంతి కి భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎల్లారెడ్డి ప్రజలు అన్నదమ్ముల వలే కలిసి ఉండి ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా అందరికి, అన్ని ప్రాంతాల వారికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సి.ఐ బి.రవీందర్ నాయక్ , ఎస్.ఐ బొజ్జ మహేష్ తో పాటు ఆయా మత పెద్దలు, ఆయా పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ ఓ సి అందజేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండలం గన్నారం గ్రామానికి చెందిన అంకం రాజమణి స్పైనల్ స్టెనోసిస్ తీవ్ర సమస్య వల్ల హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వైద్యానికి అయ్యే ఖర్చు వారి వద్ద లేకపోవడంతో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డిని కలవడం జరిగింది.వీరు నిరుపేదలు కావడంతో వైద్యం చేయించుకొనుటకు డబ్బులు లేకపోవడంతో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఐదు లక్షల ఎల్ఓసిని ఇవ్వడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**సూర్య- నవీపేట్**



ప్రతి పేద మహిళను గుర్తించి మహిళా సంఘాలలో చేర్చి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలని రాష్ట్రస్థాయి గ్రామీణ, పేదరిక నిర్మూలన సంస్థ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భారతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమైక్య 14వ మహాజన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్రస్థాయి గ్రామీణ, పేదరిక నిర్మూలన సంస్థ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భారతి మాట్లాడుతూ. మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని తమ సంఘాలను ఎలా నడిపించుకోవాలో వివరించారు. గ్రామాలలో ఉన్న ప్రతి మహిళ సంఘంలో చేరాలని సూచించారు. ప్రతి పేద మహిళను గుర్తించి మహిళా సంఘంలో చేర్చి వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక సహకారంతోనే గ్రామాలలో కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పాఠశాల యూనిఫామ్స్ తో పాటు అనేక రకాల సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడుపాటును అందిస్తుందని అన్నారు. సంఘులు పంచ సూత్రాలను అమలు చేయాలని అన్నారు. మండలంలో మహిళా సంఘాల పనితీరును ప్రశంసించారు. అనంతరం మండల సమైక్య నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలు కే జ్యోతి నవీపేట్, కార్యదర్శి లక్ష్మి నాగేపూర్, కోశాధికారి సుశీల జన్నెపల్లి లను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాస్, ఏపీఎం భూమేశ్వర్ గౌడ్, సీసీలు శ్రీనివాస్, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం నిరంతర విద్యుత్తు సరఫరాకు విద్యుత్ అధికారుల కృషి

### - ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి టౌన్**



అన్న వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని ప్రధానమైన జిజిహెచ్ ఆసుపత్రిలో అలాగే మల్లన్న గుట్ట వాటర్ సప్లై కేంద్రంలో వరుణ్ రెడ్డి, CMD, టీజీఎన్‌పీడీసీఎల్ ఆదేశాల మేరకు శనివారం రోజునఎస్ ఈ శ్రవణ్ కుమార్, పర్యవేక్షణ ఇంజనీర్, కామారెడ్డి జిల్లా రానున్న వర్షా కాలంలో వైటల్ ఇన్స్టిట్యూషన్స్ నిరంతర పవర్ సప్లై గుర్చి జిల్లా జనరల్ హాస్పిటల్ ను సందర్శించి, నిరంతర పవర్ సప్లై విషయం గుర్చి హాస్పిటల్ సూపరిండెంట్ తో చర్చించడం జరిగింది. పవర్ జనరేటర్ యెక్క ఆటో మోడ్ ఆపరేషన్ మరియి డీజిల్ లెవెల్ వివరాలు తనిఖీ చేయడం జరిగింది. మల్లన్న గుట్ట మిషన్ భగీరథ పంప్ హౌస్ ను కూడా సందర్శించి నిరంతర పవర్ సప్లై గుర్చి వివరాలు తెలుసుకున్నారు. అందులో పని చేస్తున్న సిబ్బందికి సూచన ఇవ్వడం జరిగింది. పట్టణ ప్రజలకు కూడా భారీ వర్షాలు పడ్డ విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామని ఎస్ ఈ శ్రావణ్ కుమార్ అన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్

**సూర్య మాక్లూర్**




తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దాత్రిక వెంకటేశ్వర్ రావు శనివారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు తనకు ఎంతో సహాయసహకారాలు అందించారన్నారు. లయన్స్ క్లబ్ మెంబర్ గా ఉన్నందున కళాశాలకు ఏ సేవ చేయడానికైన సిద్ధంగా ఉంటానని తెలిపారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు.ఇంఛార్జి ప్రిన్సిపాల్ గా లావణ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.